## గేట్వే బైబిల్ అకాడమీ 6 మే 2015

## 8వ వారం క్రైస్తవ నాయకత్వం - దేవుడిచ్చిన దర్శనాన్ని సొంతం చేసుకొనుట (2వ భాగం)

**పరిచయం**: మొదటి భాగంలో 'దర్శనం' గురించి చూడటం ప్రారంభించాము. ఇతరులను ఒక గురి యొద్దకు నడిపించుటకు, దర్శనం అనేది చాల ప్రాముఖ్యమైనది. కనుక దర్శనం ఒక లక్ష్యంను ఇచ్చి, స్థానిక సంఘంలో నిర్ణయాలను తీసుకొనుటకు ఒక కొలతలా సహాయపడుతుంది. దర్శనం, సంఘం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమిటో తెలుసుకునేలా చేసి, అది జరిగించుటకు మనుష్యులను పంపిస్తుంది. దర్శనం స్ఫూర్తిని కలిగించి, శక్తిని విడుదల చేస్తుంది. దేవుని చే ఇవ్వబడిన దర్శనం తిరిగి దేవునికి మహిమను తీసుకొస్తుంది.  దేవుని దర్శనాన్ని గుర్తించుట అను ఒక సవాలు ఈ రెండో భాగం లో చూద్దాం.

Bill Hybels ఈ విధంగా చెప్పెను 'దర్శనం అనేది నీవు దేవునికి సమర్పించుకుంటే నీ జీవితంలో (సంఘంలో) దేవుడు ఏమి చేయాలనీ ఆశిస్తున్నాడో తెలుసుకునే సామర్ధ్యాన్ని ఇస్తుంది' అని. ఆ ఇచ్చిన దానిని వాక్యధ్యానం ద్వారా, ప్రార్ధన ద్వారా, కలల ద్వారా, సమాచారం ద్వారా, అనుభవం ద్వారా, వరాల ద్వారా మరియు నైపుణ్యాల ద్వారా. ఇవన్ని కూడా నీ దర్శనాన్ని తెలుసుకోవడానికి చాలా ప్రాముఖ్యమైన సాధనాలు. దానికొరకు ఎదురుచూడండి.

అపోస్తులుల కార్యములు 11:1-18 చూచి, దేవుని దర్శనాన్ని సొంతం చేసుకునే సూత్రాలను తెలుసుకొని, స్ఫూర్తిని పొందుదాము. అపో.పౌలు మొట్టమొదట అన్యులకు  (యూదులు కానివారు) తను చేసిన పని గురించి వివరించి తద్వారా వారు మార్పు పొందుటను గూర్చిన సందర్భం అది . Rev . John Wiltshire అనే నాముందు ఉన్న Methodist కాపరి, 20 సం' క్రితం మొదటిసారి Hexthorpe Methodist సంఘంలో చెప్పిన భోధ నుండి ఈ క్రింది సారాంశం తీసుకొనబడింది.

1. **దర్శనం: దేవునిచే ఇవ్వబడినది - ప్రార్ధనలో అది ప్రారంభమవుతుంది (అపో. కార్యములు 11:1-5)**

"నేను యొప్పే పట్టణములో ప్రార్ధనచేయుచుండగా" (5వ వచనం). మత్తయి 7:7-8 లో యేసు పల్కిన మాటలు ఈ విధంగా ఉన్నాయి "అడుగుడి మీకియ్యబడును. వెదకుడి మీకు దొరకును, తట్టుడి మీకు తీయబడును. అడుగు ప్రతివాడును పొందును, వెదకువానికి దొరకును, తట్టువానికి తీయ బడును" పరిశుద్ధ గ్రంధం మనల్ని వ్యక్తిగతంగా (మత్తయి 6:6) మరియు ఇతరులతో కూడి (అపో. కార్యములు 13:1-3) ప్రార్ధించుమని పిలుస్తుంది. ఇంకా చెప్పాలంటే ప్రార్ధన వాతావరణంలోనే మనము జీవించాలి (అపో. కార్యములు 16:9-10). కనుక దేవుని దర్శనాన్ని పొందుకోవడానికి, అర్ధం చేసుకోవడానికి ప్రార్ధన ముఖ్య స్థలం.

2. **దర్శనంలో దేవుడిచ్చిన సారాంశం ఉంటుంది (అపో. కార్యములు 11:5-10)**

దైవ దర్శనం లో దేవుడు, మనుష్యజాతికి ఆయన ఉద్దేశ్యాలు , చిత్తం ఉంటాయి. పేతురుకు ఇవ్వబడిన దర్శనంలో ఆ పెద్ద దుప్పటి, సంఘమై ఉన్నది. అందులో అన్ని రకాల మనుష్యులు కూడుకుంటారు, వారు ఏ దేశం, జాతి లేక భాష వారైనప్పటికీ. యూదుల నమ్మిక కోణం నుంచి చూస్తే , ఇందులో 'అపవిత్రం' గా పరిగణించబడ్డ ఆహారాన్ని తిన్న అన్యులు కూడా ఉన్నారు. దీని గురించి యేసు తన బోధలో ఈ విధంగా చెప్పారు "వెలుపలినుండి లోపలికి పోయి మనుష్యుని అపవిత్రునిగా చేయగలుగునది ఏదియు లేదు గాని, లోపలినుండి బయలు వెళ్లునవే మనుష్యుని అపవిత్రునిగా చేయునవెను." (మార్కు 7:15,16). 1 తిమోతి 2:4 లో చెప్పిన ప్రకారం ఎటువంటి అడ్డంకులు లేవు 'ఆయన, మనుష్యులందరు రక్షణపొంది సత్యమునుగూర్చిన అనుభవజ్ఞానముగలవారై యుండవలెనని యిచ్ఛయించుచున్నాడు'. దేవుడిచ్చిన దర్శనంలో దేవునివాక్యం తో ఏకీభవించే దేవుని సారాంశం ఉంటుంది.

**3. దర్శనం అనేది దేవుడిచ్చిన అవకాశాలను గట్టిగా పట్టుకుంటుంది.**

పేతురుకు దర్శనం కలుగటం, వెంటనే కోర్నేలి ద్వారా అన్యులు పేతురు గృహానికి పంపబడటం, ఈ రెండు సరిగ్గా ఒకేసారి సంభావిస్చేలాగా దేవుడు సమకాలీకరించారు. ఇప్పుడు పేతురు కేవలం దేవుడు చెప్పినదానికి లోబడటం ఒక్కటే అవసరమై ఉన్నది. చెప్పాలంటే తరువాత సందర్భంలో పేతురు ఈ విధంగా చెప్పెను "కాబట్టి అగ్రిప్ప రాజా, ఆకాశమునుండి కలిగిన ఆ దర్శనమునకు నేను అవిధేయుడను కాక.." అపొ. కార్యములు 26:19. కనుక దేవుడు 1 కొరింథీయులకు 2:9-10 లో చెప్పినట్టుగా అద్భుతమైన విధానాలలో పనిచేస్తారు "ఇందును గూర్చిదేవుడు తన్ను ప్రేమించువారికొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరముకాలేదు అని వ్రాయబడియున్నది. మనకైతే దేవుడు వాటిని తన ఆత్మవలన బయలుపరచి యున్నాడు; ఆ ఆత్మ అన్నిటిని, దేవుని మర్మములను కూడ పరిశోధించుచున్నాడు.". కనుక దేవుడు అనుగ్రహించే అవకాశాల కోసం చూడాలి. అవి నిన్ను ముందు ఆశ్చర్యపరుస్తాయి , కాని అవి దేవునిచే నీకు తెరువబడిన అవకాశాలు. దేవుని మార్గాలు ఇలా ఉంటాయి.

**4. దైవదర్శనం దేవునికి మహిమ తీసుకొస్తుంది (అపొ. కార్యములు 11:15-18)**

దైవదర్శనం ద్వారా దేవుడు పేతురుకు స్పూర్తిని కలుగజేశారు. పేతురు విధేయత చూపడం వలన, అది అన్యులు దేవుణ్ణి తెలుసుకొని రక్షింపబడటానికి ద్వారాన్ని తెరిచింది, తద్వారా ఆ దర్శన నెరవేర్పు దేవునికి మహిమ తీసుకొచ్చింది. 'వారు ఈ మాటలు విని మరేమి అడ్డము చెప్పక అట్లయితే అన్య జనులకును దేవుడు జీవార్థమైన మారుమనస్సు దయచేసి యున్నాడని చెప్పుకొనుచు దేవుని మహిమ పరచిరి.' (అపొ. కార్యములు 11:18). కీర్తనలు 115:1 లో ఈ విధంగా చదువుతాము 'మాకు కాదు, యెహోవా మాకు కాదు నీ కృపాసత్యములనుబట్టి నీ నామమునకే మహిమ కలుగునుగాక'. ఇంకా ముందు పేతురు ఎలా దేవుడిచ్చిన దర్శనాన్ని సొంతం చేసుకొని, ఎలా సువార్త అనేది సంస్కృతి, సాంప్రదాయ ఆటంకాలను దాటేసింది అనేవి పరిశుద్ధ గ్రంథంలో చూద్దాం. అపొ. కార్యములు

10:1-48 లో పేతురుకు మొదటి దర్శనం ఎలా బయలుపరచబడిందో , ఎలాగ అపొ. కార్యములు 11:1-10 లో యూదా విశ్వాసుల ముందు మళ్లీ అది వివరించారో అనేది చాలా ప్రాముఖ్యమైన అంశం. అది అపొ. కార్యములు 26:19 లో మరలా ఉటంకించబడుతుంది.

**దర్శనం అనేది వ్యక్తిగతమైనది**. అది మొట్టమొదటి సూత్రం. అపొ. కార్యములు 11 లో పేతురు ఒక్కరికే ఈ దర్శనం బయలుపరచబడింది. అది వ్యక్తిగతంగా తనకు సంబంధించినది, నిజానికి అతను ఒక యూదుడు. పరిశుద్ధ గ్రంథం చూస్తే పెద్ద భాగంలో దర్శనం అనేది ముందు ఒక్క వ్యక్తికి మాత్రమే ఇవ్వబడింది. మొదటి భాగంలో మనం అబ్రహాము యొక్క దర్శనం (ఆదికాండంలో ఉన్న) మరియు పత్మాసు ద్వీపంలో యోహాను యొక్క దర్శనం (ప్రకటన గ్రంథంలో ఉన్న) గురించి చర్చించుకున్నాం. యేసు పుట్టిన ఆ రాత్రి దూతలు, గొర్రెల కాపరులకు ఒకేసారి కనిపించి సువార్తను బయలుపరచడం మనం చూస్తాం. ఒకేసారి కొంతమందికి బయలుపరిచే సందర్భాలు కూడా ఉన్నాయి. కాని, సాధారణంగా ఉన్న క్రమం, దర్శనం ముందు ఒక వ్యక్తిలో జన్మిస్తుంది. మొదటిగా కదిలించేది మాత్రం మామూలుగా కేవలం ఒక్క వ్యక్తి మాత్రమే. ఇది దేనితో పోల్చి చెప్పోచ్చంటే నూతన కాపరి స్థానిక సంఘానికి రావటం లేక వ్యాపారంలోకి కొత్తగా నిర్వాహణ అధికారి తన బాధ్యతలను చేపట్టడం లేక రాజకీయంలోనికి కొత్త నాయకుడు తన బాధ్యతలను చేపట్టడం వంటిది. ఇంకో నూతన దర్శనం బయలుపడటానికి కొన్నిసార్లు ఎక్కువ సమయం పట్టదు.

రెండవదిగా, **దర్శనం అనేది స్పష్టమైనది**. దేవుడిచ్చిన దర్శనం ఎటువంటి తికమక లేకుండా చాలా సులభంగా అర్థమయ్యేదిగా ఉండాలి. నీవు దానికి పోల్చుకోవచ్చు. అపో.పేతురుకు ఇవ్వబడిన దర్శనం కూడా ఇటువంటిదే. వార్తను తప్పుగా అర్థం చేసుకునే అవసరమే లేదు. సువార్త అనేది ప్రతి ఒక్కరి కోసం అన్నదే దాని సారాంశం, వారు యూదులు లేక అన్యులు అయినప్పటికీ. గేట్వే దర్శనం కూడా చాలా స్పష్టమైనది 'Barnsley లో ఇతర సంఘాలతో కలిసి, ప్రతి ఒక్కరికి యేసుక్రీస్తు సువార్తను అందజేయాలి'

దీని భావం ఏమిటంటే, మూడవదిగా, **దర్శనం అంటే ఇతరులతో పంచుకోదగినది**. దర్శనం అనేది ఒక్క వ్యక్తికి మాత్రమే బయలుపరచబడినా, అది ఇతరులతో పంచుకోవాలి. మొదటి దర్శనం స్పష్టంగా చెప్పడానికి ఇతరుల సహాయం అవసరం అవ్వొచ్చు, తరువాత అది ఇతరులతో పంచుకోవాలి. ఒకవేళ వారు దానికి అంగీకరించకపోతే , అది బోల్తా పడినట్టే. అపో.పేతురు ఏమి సంభవించిందో ఇతరులతో పంచుకున్నప్పుడు, వారు దానిని కొనసాగించవలసిన అవసరం ఉంది అని నిర్ధారించారు. వారు దానికి అంగీకరించి  వెంబడించారు. అదే 'అపోస్తులుల కార్యములు' మిగిలిన కథ. (ఆ దర్శనం గురించి శోధింపబడినప్పుడు, అది కొనసాగించుటకు ఎన్నో సమస్యలు వచ్చినాయి). మోషే విషయంలో ఐగుప్తు బంధకం నుండి మనుష్యులను విడిపించి, స్వతంత్రులుగా చేయుటకు , దర్శనం తర్వాత , తానే ప్రధానంగా కదిలించే వ్యక్తిగా ఉన్నారు. కాని దర్శనం అనేది స్ఫూర్తిని కలిగించేదిగా ఇతరులతో పంచుకుంటే, కోట్ల మంది దాని నెరవేర్పు కొరకు వెంబడిస్తారు (ఉండేకొద్దీ)

నాలుగవదిగా, **దర్శనం అనేది వాస్తవికమైనదిగా ఉండాలి**. దర్శనం అనేది అసాధ్యంగా అనిపిస్తే ఎవ్వరికి అది స్ఫూర్తిని ఇవ్వదు. ఒకవేళ అది చాలా పెద్దదైతే, అందరిని నిరాశపరుస్తుంది. అది చాలా అల్పమైనది అయితే , మనం సులువుగా ఆశక్తిని కోల్పోతాము. దర్శనం కలుగగానే, అపో.పేతురు వెంటనే , మొదటి అడుగు నేరవేర్చబడటం చూస్తాడు. పెద్ద చిత్రానికి ఇది ఒక చిన్న దృశ్య భాగం వంటిది. కోర్నేలి మరియు అతని ఇంటివారు విశ్వాసులుగా మారడమే ఇది. తరుచు, దర్శనం అనేది నీ వరాలపై మరియు దేవునితో నడిచిన నీ అనుభావంపై కట్టబడుతుంది. పేతురుకు బయలుపడిన దర్శనం అకస్మాత్తుగా కలిగినది కాదు మరియు పూర్తిగా క్రొత్త ప్రత్యేక్షత కూడా కాదు. యేసుతో 3 సం' నడిచిన అనుభవం ఆయనకు ఉంది మరియు యేసే స్వయంగా ప్రతీ ఆహారం పవిత్రమైనది అని నిర్ధారించడం తనకు తెలుసు. బహుశ ఇంకా ప్రాముఖ్య మైనది ఏమిటంటే, యేసు అన్యులకు వ్యక్తిగతంగా (మత్తయి 15:22) మరియు వారి సమూహానికి (మార్కు5:1) ఉపచారం చేయడం కూడా పేతురుకు తెలుసు. అయినప్పటికీ దైవదర్శనం మనకు ఆశ్చర్యాన్ని , విస్మయాన్ని కలుగజేస్తుంది. ఎందుకంటే దేవుడు ప్రత్యేక్షతల్లో నూతన స్థాయిల్లోకి మనల్ని నడిపిస్తూ ఉంటారు కాబట్టి.

చివరిగా, **దర్శనాలు ఉత్తేజపరుస్తాయి**. 'ఉత్తేజం ప్రేరణ కలిగిస్తుంది. సరైన విధంగా వాడుకుంటే, అది నీ విశ్వాసాన్ని వృద్ధి చేస్తుంది. నీ సమర్పణను లోతుగా నడిపిస్తుంది మరియు అధిక శక్తిని ఇస్తుంది. ఇటువంటి ఉత్తేజాన్ని ఎలా పొందుతాము? నీ దర్శనాన్ని తెలుసుకోవడం ద్వారా. అపో.పేతురు కు ఇవ్వబడిన దర్శనం దేవుని సువార్తను నూతనమైన విధానాలలో వ్యాపింపచేయడానికి చాలా స్ఫూర్తిని కలిగించింది అనడానికి అనుమానమే లేదు. అపో.పౌలు దీనిని చేపట్టి ఒక మార్గ దర్శకుడుగా ఈ సువార్తను తనకు అపరిచితమైన భూభాగం అయిన ఇప్పుడు మనకు తెలిసిన ఈ యూరప్ కు అందించారు.

ఆశ్చర్యంగా, మనుష్యులను దర్శనం చేత చైతన్యపరచాలంటే వారి శక్తిని సరైన విధంగా వాడబడాలంటే, వారికి ఒకే శత్రువు లేక ప్రత్యర్థి అవరసరమై వున్నది అని Jeff Grout చెప్పెను. మన దర్శనాన్ని స్పష్టంగా తెలుసుకోవడానికి , మన శత్రువును గుర్తించడం లేక ఒక శత్రువును సృష్టించుకోవడం సహాయపడుతాయి అని Grout సూచిస్తున్నారు. సంఘానికి శత్రువును గుర్తించడం పెద్ద కష్టమేమీ కాదు. ఆ శత్రువు సాతాను, ఆ సాతానును వెంబడించే ప్రతీ ఒక్కరికి నరకమే గమ్యస్థానం. ఉచిత రక్షణను అందించే సువార్తను గూర్చిన పరిపూర్ణ స్వభావాన్ని అవిశ్వాసులకు సాక్ష్యంగా చూపించడానికి ప్రతి క్రైస్తవుడు సంసిద్ధంగా ఉండాలి. అప్పుడు వారు 'వారు చీకటిలోనుండి వెలుగులోనికిని సాతాను అధికారమునుండి దేవుని వైపుకును తిరిగి, నా యందలి విశ్వాసముచేత పాపక్షమాపణను, పరిశుద్ధపరచ బడినవారిలో స్వాస్థ్యమును పొందునట్లు వారి కన్నులు తెరచుటకై...'అపో. కార్యములు 26:18

“దర్శనం నాయకులకు క్రీస్తు శరీరం అయిన సంఘంలో రక్త ప్రసరణకు మనస్సు స్పందించేలా, గుండె కొట్టుకునేలా, కాళ్ళు చేతులు పనిచేసేలా, చిత్తానికి లోబడేలా, ఊహలు రగిలించేలా సహాయపడుతుంది" (p195, LAWRENCE James, BFR , 2004)

**ముగింపు**: దర్శనం దేవుడు ఇచ్చినది అయితే, అసాధ్యాన్ని చేపట్టే నడిపింపు కలుగుతుంది. ఒకవేళ అది నీ స్వంత శక్తితో సాధించాలని ప్రయత్నిస్తే అది అసాధ్యంగానే మిగిలిపోతుంది. దేవుని సహాయం లేకుండా గేట్వే సంఘం Barnsley లో ప్రతి వ్యక్తికి సువార్తను అందించే దర్శనాన్ని సాధించలేదు. మన స్వంత శక్తి సరిపోదు. కాని మనల్ని బలపరచడానికి, దేవుని నడిపింపు, సహాయం, సదుపాయాలూ మరియు వనరుల కొరకు ఆయనపై విశ్వాసం ఉంచడానికి మనకి పరిశుద్ధాత్మ దేవుని సహాయం ఎంతో అవసరం.

చివరికి, దేవుడిచ్చిన దర్శనాన్ని స్వంతం చేసుకోవాలంటే , దానిని వెంబడించాలి. నిజానికి, దాని చివరి భాగం ఏమిటంటే, దర్శనానికి బూజు పట్టనివ్వకుండా దాని కొరకు పని చేయాలి. దీనికి పట్టుదల మరియు ఓర్పు చాలా అవసరం. Benjamin Disraeli ఒకసారి ఈ విధంగా చెప్పారు 'లక్ష్యాన్ని నిలకడగా కొనసాగించడమే విజయం యొక్క రహస్యం'. దైవ దర్శనం కలిగిన నాయకులు 'మేము దృశ్యమైనవాటిని చూడక అదృశ్యమైనవాటినే నిదానించి చూచుచున్నాము... ఏలయనగా దృశ్యమైనవి అనిత్యములు; అదృశ్యమైనవి నిత్యములు.' 2 కొరింథీయులకు 4: 17,18. అన్నింటికంటే ముఖ్యంగా , దేవుడు నిన్ను దేనికి పిలుచుకుంటూ ఉన్నారో , దానికి విధేయత చూపడం చాలా అవసరమైనది. John Stott ఈ విధంగా చెప్పెను.. జ్ఞానం కలిగిన వ్యక్తి కి దేవుని వాక్యంలో ఆయన ప్రజల కొరకు ఉన్న ఆయన చిత్తం తెలుసుకొనుట అలానే కొంచెం దైవవాక్యం ద్వారా, ప్రార్ధన ద్వారా , ఇతరులతో చర్చించుట ద్వారా మరియు దేవుడిచ్చిన ఆలోచన ద్వారా వ్యక్తిగతంగా దేవుని ప్రత్యేకమైన చిత్తాన్ని కనుగొనడం కంటే ముఖ్యమైనది మరొకటి లేదు.

దేవుడు నీవు ఏమి చేయాలని కోరుకుంటున్నారో ఒకసారి తెలిసాక, అక్కడే నిలువకు. ఏదో ఒకటి చేయడానికి ప్రయత్నించు. దేవుడిచ్చిన దర్శనాన్ని నెరవేర్చడానికి నీవు ఉన్న సౌకర్యవంతమైన స్థితి నుంచి బయటకు వచ్చి , నష్టము కలిగే అవకాశం ఉన్నా, దేవుని కోసం పరిశుద్ధ పనులు చేపట్టడమే (నిర్లక్ష్యంగా కాదు) విశ్వాసం యొక్క భావం.